### సామగ్రి పంపిణీ, స్వీకరణకు
## ఏర్పాట్లు పూర్తి చేయాలి
**భూపాలపల్లి ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, మే 22 : ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భూపాలపల్లి ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికపై బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయనతో పాటు ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే తన దృష్టికి తేవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీపీఆర్వో శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారి అవినాష్, డీపీవో నారాయణ రావు, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ నిర్వహించాలి
**ములుగు అదనపు కలెక్టర్ మహేందర్‌జీ**

మాట్లాడుతున్న మహేందర్‌జీ

ములుగు రూరల్, మే 22 : ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నోడల్, సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవో శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17పోలింగ్ కేంద్రాల్లో 20 మంది పీవోలు, 20 మంది ఏపీవోలు, 40 మంది ఓపీవోలు విధులు నిర్వర్తించనున్నట్లు చెప్పారు. బ్యాలెట్ పేపర్‌ను ఓటరుకు ఇచ్చే ముందు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్‌తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు అభ్యర్థి పేరు పక్కన 1 నుంచి ఆపైన నంబర్లు వేయాలని, లేకపోతే ఓటు చెల్లదన్నారు. ప్రతీ బ్యాలెట్ పేపర్‌పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని మహేందర్‌జీ సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణలతలెనినా

## చదువుతోనే బాలికల ఎదుగుదల

ఏటూరునాగారం, మే 22 : బాల్య వివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకమని, చదువుతోనే వారి ఎదుగుదల సాధ్యమని జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా అన్నారు. మండలంలోని గుర్రాల బావి గొత్తికోయగూడెంలో బుధవారం బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు వివాహం చేయాలన్నారు. అంగన్‌వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో సీడీపీవో హేమలత, బాలల పరిరక్షణ జిల్లా అధికారి హరికృష్ణ, సూపర్‌వైజర్లు శ్రీవిద్య, సోషల్ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు ఇవ్వాలి

ములుగు రూరల్, మే 22 : ఆర్డర్ కాపీలు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 4న ఆర్డర్స్ ఇచ్చి మూడు నెలలుగా పోస్టింగ్‌లు ఇవ్వలేదన్నారు. అధికారులు స్పందించి జూన్ 12 లోపు పోస్టింగ్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బైరేశ్, స్వామి, రాంప్రసాద్, బాలు, రాకేశ్ పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజనూ కొంటాం

- రైతులు అధైర్య పడొద్దు
- భూపలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

గణపురం : కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

గణపురం/ చిట్యాల, మే 22 : పండించిన ప్రతి గింజా కొంటామని, రైతులెవరూ అధైర్య పడొద్దని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. బుధవారం ఆయన గణపురం, చిట్యాల మండలాల్లో పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. గణపురం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, బుర్రకాయలగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, చిట్యాల మండలం కైలాపూర్ గ్రామ శివారు లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ పారా బాయిల్డ్ రైస్ మిల్లు, పాశిగడ్డతండా, లక్ష్మీపూర్ తండాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మండలాల్లో కలెక్టర్ మాట్లాడారు. ఈసారి వర్షాలు ముందస్తుగా వచ్చే అవకాశం ఉన్నందున సత్వరమే వరి కోతలు ప్రారంభించాలని రైతులకు సూచించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ చేసి కేటాయించిన మిల్లులకు సరఫరా చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 35 శాతం ధాన్యం కొనుగోలు చేశామని, జూన్ 15 నాటికి ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. విక్రయాల్లో నాణ్యత, తేమ శాతాన్ని పాటించాలని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైతులు ఏదేని సమస్య ఉంటే నేరుగా తనకు లేదా అదనపు కలెక్టర్‌కు ఫోన్ ద్వారా తెలపాలన్నారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరిస్తున్నానని, ఏ సమయంలో ఫోన్ చేసినా స్పందిస్తానని కలెక్టర్ చెప్పారు. సమస్యను ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్‌లో పోస్ట్ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1,500 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు చేశామని, వర్షాలతో పాక్షికంగా, పూర్తిగా పంట దెబ్బతిన్న మూడు వేల ఎకరాలపై ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు చెప్పారు. గణపురం మండలంలో 500 ఎకరాల పంట నష్టం జరిగినట్లు నివేదిక పంపామన్నారు. జిల్లాలో దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతుకు త్వరలో పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ధర్మారావుపేట శివారు నగరంపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను కలెక్టర్ పరిశీలించారు. బుర్రకాయలగూడెం పాఠశాల మరమ్మతు పనులకు రూ.1.70 లక్షలు కేటాయించామని ముందస్తుగా రూ.42 వేలు మంజూరు చేసినట్లు చెప్పారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనుల్లో ఎక్కడైనా మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు నిర్మాణం పనులు మిగిలి ఉంటే తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మన ఊరు మన బడిలో 140, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా 271 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు తెలిపారు. అన్ని పాఠశాలను ఎంపీడీవోలు తనిఖీ చేయాలని, మైనర్ మరమ్మత్తు పనులుంటే తక్షణమే చేపట్టేలా ప్రతిపాదన సమర్పించాలని ఆదేశించారు. అనంతరం మైలారం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. రూ.6.20 లక్షలతో మరమ్మతులుకు ప్రతిపాదనలు రాగా రూ.1.50 లక్షలు మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. వీవో, హెచ్ఎం పేరున బ్యాంకు ఖాతా ప్రారంభించామని 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు చేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులకు నిధులు చెల్లింపునకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించామని, నిధులు డ్రా చేసేందుకు చెక్కు బుక్కులు తక్షణమే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. పారా బాయిల్డ్ రైస్ మిల్లుకు చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ మండలాల్లోని 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఓపీఎంఎస్ ద్వారా కేటాయింపులు చేశామన్నారు. ఇప్పటివరకు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ మిల్లుకు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం సీఎంఆర్ ఇంకా 200 మెట్రిక్ టన్నులు ఆడాల్సి ఉందని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రూ.2.50 లక్షలతో పాశిగడ్డతండా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులు, లక్ష్మీపూర్ తండాలో రూ.2.25 లక్షలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా వాషింగ్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, డీఎం రాఘవేందర్, జిల్లా సహకార అధికారి శైలజ, గణపురం పీఏసీఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, ఎంపీడీవో భాస్కర్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్, చిట్యాల ఎంపీడీవో శ్రీలత, ఎంపీవో రామకృష్ణ, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, వీవో అధ్యక్షురాలు పూర్ణ ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేటలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట/ ములుగు రూరల్/ వెంకటాపూర్, మే 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెనువెంటనే కాంటాలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డు, చల్వాయిలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చల్వాయి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జిల్లా కేంద్రంలో మహిళా సంఘం భవనంలో సంఘాల సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దస్తువుల తయారీ, వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామ సమీపంలోని ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీ మిల్లును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతులు ఎగుమతుల రికార్డులను పరిశీలించారు. మిల్లుకు వచ్చే ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, ఎలాంటి తరుగు విధించకుండా రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు. రైతులకు ఇబ్బందులు గురిచేసినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యానికి సంబంధించి ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు అన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మిల్లు యాజమాన్యం రైతులకు కట్టింగ్‌తో దిగుమతి చేసుకుంటున్నారా, ఇతర ఇబ్బందులకు గురి చేస్తున్నారా అని రైతులతో ఫోన్లో తెలుసుకున్నారు. ఆయా మండలాల్లో, కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులు అధికారులకు సహకరించాలని, అధికారులు సైతం కొనుగోళ్లను ముమ్మరం చేయాలన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అకాల వర్షాల కారణంగా ఆయా కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో గుర్తించిన పాఠశాలలో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండొద్దని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా దుస్తులు తయారు చేసి ఇవ్వాలని మహిళా సంఘాలకు సూచించారు. జిల్లాలో 50, 175 ఎకరాల్లో లక్షా 4,775 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఎఫ్ఐఏ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల కారణంగా కొన్ని చోట్ల వరి ధాన్యం తడువగా ఆరబెట్టి తీసుకురావాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారన్నారు. కొందరు రైతులు కంగారుపడి రైస్ మిల్లర్లకు తక్కువ ధరకే అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎవరూ తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. 19న కురిసిన వర్షానికి 7వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని, దానిని సైతం కొనుగోలు చేయనున్నటు చెప్పారు. రైతులు ఎలాంటి ఇబ్బందికి గురైనా 93474 16178 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వారం రోజుల పాటు 24 గంటలు నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, సివిల్‌సప్లై మేనేజర్ రాంపతి, డీపీవో సర్దార్‌సింగ్, డీపీఆర్‌వో ఎండీ రఫిక్, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, ములుగు, వెంకటాపూర్ ఎంపీడీవోలు రామకృష్ణ, రాజు, ఎంపీఓ శ్రీనివాస్ , గోవిందరావుపేట తహసీల్దార్ సృజన్‌కుమార్ ఉన్నారు.

## వదేవతలను దర్శించుకున్న యూత్ సర్వీసెస్ కమిషనర్

సమ్మక్కకు మొక్కులు చెల్లిస్తున్న వెంకటేశ్వర్లు

తాడ్వాయి, మే 22 : సమ్మక్క-సారలమ్మను బుధవారం యూత్ సర్వీసెస్ కమిషనర్ వాసం వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఆయనకు పూజారులు, దేవాదాయశాఖ అధికారులు స్వాగతం పలికి అమ్మవార్ల గద్దెల వద్దకు తీసుకెళ్లగా ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించిన అనంతరం పూజారులు అమ్మవారి వస్త్రాలతో పాటు ప్రసాదాన్ని అందజేశారు.

## నేడు ఎరుకల నాంచారమ్మ జాతర
**హాజరుకానున్న నాలుగు రాష్ట్రాల ఎరుకల కులస్తులు**

వెంకటాపూర్, మే 22 : మండలంలోని రామంజాపూర్‌లో ఎరుకల నాంచారమ్మ జాతర గురువారం వైభవంగా నిర్వహించనున్నారు. ఎనిమిదేండ్లుగా ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తున్నారు. ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున నిర్వహించే జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు హాజరవుతారు. జాతర మొదటి రోజు లక్ష్మీదేవిపేట నుంచి నైవేద్యం తీసుకొచ్చి నాంచారమ్మకు సమర్పించి పూజలు చేస్తారు. కాగా, జాతరకు హాజరుకావాలని మంత్రి సీతక్కకు ఆలయ చైర్మన్ సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కేతిరి భిక్షపతి, పల్లగొండ భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★డయాలసిస్ టెక్నిషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

CHANGE OF NAME
★I, GOGILKAR KALYANI (Old Name) R/o H.No.12-3-67, Yellamma Bazar, Matwada, Warangal District-506 002. I have changed my Name as AREMAN KALYANI (New Name).
NTW-000

శుభవార్త
★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

## మృతుడి కుటుంబానికి పరామర్శ

గణపురం, మే 22 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మాజీ మండలాధ్యక్షుడు చాంద్‌పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, నాయకులు తిరుపతి, శనిగరపు రాజేందర్, జాన య్య, యూత్ నాయకులు చింటూ, గౌతమ్ తదితరులున్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

గోవిందరావుపేట, మే 22 : ఫర్టిలైజర్ యజమానులు, సీడ్ వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పస్రా సీఐ శంకర్ అన్నారు. మండలంలోని పస్రా పీఎస్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ వ్యాపారులు రైతులకు మేలైన విత్తనాలు అమ్మాలని, ప్రతి పత్తి విత్తన ప్యాకెట్, ధాన్యం బస్తాలకు తప్పనిసరిగా బిల్లు ఇస్తూ స్టాక్ రిజిస్టర్లను వాడాలన్నారు. బోగస్ కంపెనీల విత్తనాలు అమ్మినా, ప్రోత్సహించినా చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై కమలాకర్‌తో పాటు వ్యాపారులు, సీడ్ వ్యాపారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి

తాడ్వాయి, మే 22 : ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి డ్రైవర్ మొక్కటి రోహిత్ (26) మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కొడిశాల గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామరతోగుకు చెందిన కుంజ బుజ్జిరాములు వద్ద రోహిత్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుజ్జి రాములు అత్తగారి ఊరైన గోవిందరావుపేట మండలం మొద్దులగూడేనికి ట్రాక్టర్‌పై వచ్చారు. ఉదయం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా కొడిశాల దాటిన అనంతరం చెక్కల ఒర్రె వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనే బోల్తాపడింది. ట్రాక్టర్ రోహిత్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. రోహిత్ బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

కన్నాయిగూడెం, మే 22 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. బుధవారం ఎగువ నుంచి 1500 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో నీటిమట్టం 75.50 మీటర్లకు చేరింది. దీంతో బరాజ్ ఒక గేటు ఎత్తి 700 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి ఎదుర్కోలు

స్వామి వారి ఎదుర్కోలు నిర్వహిస్తున్న దేవస్థాన సిబ్బంది

మంగపేట, మే 22 : మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా బుధవారం స్వామివారికి తిలతైలాభిషేకం చేసి వెండి నగలతో ప్రత్యేక అలంకరణ పూజా క్రతువులు చేశారు. వేణుగోపాలస్వామికి తిరుమంజనం, శ్రీకృష్ణస హస్ర నామస్తోత్ర పారాయణం చేశారు. సాయంత్రం లక్ష్మీనర్సింహస్వామికి ఆదిలక్ష్మి-చెంచులక్ష్మి అమ్మవార్లను పల్లకీలో తీసుకొచ్చి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు. అనంతరం మహానివేదన తదితర కార్యక్రమాలను జరిపారు. కాగా నేడు స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం కల్యాణ మండపంలో మధ్యాహ్నం 12:32 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌చార్జి ఈవో మహేశ్, ప్రధాన అర్చకులు తెలిపారు. ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ గీతే బాబా సాహెబ్ పర్యవేక్షణలో సీఐ రాజు, ఎస్సై రవికుమార్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థాన ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, మురళీశర్మ, వెంకటనారాయణశర్మ, సీతారాములు, శేషు, భద్రాచలం దేవస్థాన వేద పండితులు అమరవాది మురళీకృష్ణమాచార్యుల బృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీపీ, మానేరును సందర్శించిన ఏఎస్‌వోలు

గణపురం/ కాటారం, మే 22 : నాలుగు రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా మూడో రోజు గణపురం మండలం కేటీపీపీ, కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధి మానేరు నదిని కేంద్ర అధికారుల బృందం బుధవారం సందర్శించింది. కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనితీరు, విద్యుత్ ఉత్పత్తిని అక్కడి ఏఈలను ఏఎస్‌వోలు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాశ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెల్పూర్ ఎస్సీ కాలనీలో ప్రజల స్థితిగతులు, ఆర్థిక అసమానతలను వారి నుంచి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, పిల్లల చదువుల వివరాలు సేకరించారు. అనంతరం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పిల్లలకు డిజిటల్ క్లాసులపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సంఘాల పనితీరు, లోన్లు, వాటితో మహిళలు చేసే పనులను తెలుసుకున్నారు. కాటారం మండలం గంగారం గ్రామంలో ఏఎస్‌వో హిమాన్షు, నిషాన్ సింగ్, నీరజ్‌కుమార్, వివేక్ కుమార్, అరుణ్‌కుమార్ రైతులతో మాట్లాడారు.సాగు విధానాలు, రైతుల జీవన శైలిని తెలుసుకున్నారు. పంట సాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలు ఎంత మేరకు ఉపయోగకరంగా ఉన్నాయో ఆరా తీశారు. మానేరు నది నుంచి నీరు అందకపోతే పంటలు పండించడానికి రైతులు అనుసరిస్తున్న ప్రత్యామ్నాయాలను తెలుసుకునారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఎస్‌హెచ్‌జీ బృందాలు వేసిన విలేజ్ మ్యాప్‌ను చూసి ప్రశంసించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, ముక్కెర హేమంత్ , ఏపీఎం ఇమామ్ ఉన్నారు.

గణపురం: ఏఎస్‌వోలకు కేటీపీపీ యంత్రాల పనితీరును వివరిస్తున్న ఏఈ

కాటారం : బొడ్రాయికి పూజలు చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## యువత స్వయం ఉపాధికి కృషి
**ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్‌బాబు**

మల్హార్/కాటారం, మే 22 : మారుమూల ప్రాంత మహిళలు, యువత స్వయం ఉపాధికి కృషి చేస్తానని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం ఆయన మల్హార్ మండలంలోని తాడిచర్లలో బొడ్రాయి మారుకొలుపు, కాటారం మండలం గుమ్మళ్లపల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తాడిచర్ల డేంజర్ జోన్ సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయన వెంట భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుండు రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజారెడ్డి, మండలాధ్యక్షులు బడితల రాజయ్య, ప్రభాకర్‌రెడ్డి, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, డైరెక్టర్ తిరుపతిరావు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, నాయకులు సురేశ్‌రావు, కొండ రాజమ్మ